# తప్పని! నువ్వు రాక్షసివి

**చావా రామకోటి**

▦ రంగనాయకి విధవ

ఆమె భర్త రాజారావు చనిపోయి దాదాపు పది సంవత్సరాలు కావస్తోంది.

భర్త బ్రతికివున్న రోజుల్లో రంగనాయకి గొప్ప పతివ్రత ఎంత గొప్ప పతివ్రతంటే భర్తనుతప్ప పరాయి మగాణ్ణి కనీసం కన్నెత్తి కూడా చూడకూడదనుకునే నియమం గలది. భర్త వెంట తప్ప ఒంటరిగాకూడా బయటకు వెళ్ళకూడదనే నిష్ఠ కలది చుట్టుపక్కలవాళ్ళు ఆమెలో మహాలక్ష్మికళ ఉట్టిపడుతుందనేవారు.

భర్తనుండి ఆమెకు సర్వసుఖాలు లభ్యమయ్యేయి ఆమెతోడిదే లోకంగా వుండేవాడు. చిలిపిగా నవ్వుతూ, కొంటెగా ఆమెను ఏడిపిస్తూ, ఆమెకు సర్వసుఖాలూ అందించేవాడు బహుశ విధి వారి అనుకూల దాంపత్యం చూసి అసూయ పడిందేమో, నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, ఆమెకు ఇంక ఏ సుఖమూ అందించలేనంత దూరం రాజారావును తీసుకవెళ్ళింది. పరువాల వయసు బుసలుకొట్టే స్థితిలో ఆమె నుండి భర్తను దూరం చేసింది

రంగనాయకికి దీపక్ ఏకైక పుత్రుడు పదకొండు సంవత్సరాల వయసు. కాన్వెంటులో ఆరవ తరగతి చదువుతున్నాడు. చురుకైన చక్కని కుర్రవాడు రంగనాయకికి కొడుకంటే ప్రాణం. ఆమె కొడుకును చూసుకునే ఇన్నాళ్ళు బ్రతికిందంటే బహుశ అతిశయోక్తి కాదేమో!

చక్రవర్తి రంగనాయకి భర్త రాజారావుకు సన్నిహిత మిత్రుడు. వాళ్ళమధ్య రహస్యాలేవి వుండేవి కావు. ప్రతి విషయంలో పరస్పరం మనసు విప్పి మాట్లాడుకునేవారు ఇద్దరూ బ్యాంకులో సహోద్యోగులు. రాజారావు బ్రతికున్న రోజుల్లోరోజూ బ్యాంకునుండి ఇద్దరూకలిసి రాజారావు ఇంటికి వచ్చేవారు కొద్దిసేపు పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ కాలక్షేపంచేసి. ఆ తిరువాత చక్రవర్తి ఇంటికి వెళ్ళిపోయేవాడు మిత్రుల సంభాషణలో రంగనాయకి కూడా తరచూ పాల్గొనేది రంగనాయకితోకూడా ఎంతో కలుపుగోలుగా వుండేవాడు చక్రవర్తి.

అసలు రాజారావు రోడ్డు ప్రమాదంలో మరణించిననాడు, రంగనాయకికంటే చక్రవర్తే ఎక్కువ బాధపడ్డాడు. గగ్గోలుగా ఏడ్చాడు నెల రోజులదాకా మామూలు మనిషి కాలేకపోయాడు కొంచం కుదుటపడిన తరువాత రంగనాయకి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు విచారించాడు. ఆ తరువాత రోజూ వెళ్ళి బాగోగులు విచారించి, ఏమేమి కావాలో అడిగి మరీ తెలుసుకుని, కొని తిసుకవచ్చేవాడు మిత్రుడుగా అతని కుటుంబ విషయంలో తన బాధ్యతను శక్తికిమేర నిర్వర్తించేవాడు. రంగనాయకికి చనువుగా ఇంకా దగ్గరయ్యాడు.

రంగనాయకి భర్త ఎడబాటును తట్టుకోలేకపోయింది. కొన్నాళ్ళకు తాత్కాలికంగా సేద తీరినట్లయినా, రోజులు గడుస్తున్నకొద్దీ ఆ లోటు ప్రతి విషయంలోనూ కొట్టవచ్చినట్లు కానవచ్చేది. రంగనాయకి వయసులో ఉన్న యువతి

అందమయిన ముఖం, బిగిసడలని శరీరం, అంగాంగం చేసే చిరుసవ్వడులు ఆమెను నిదకు దూరం చేసేవి మత్తుగా రొమ్ములు గమ్మత్తులు చేస్తుంటే పక్కపై పిచ్చిగా దొర్లేది ఒకో రాత్రి ఆమెను ఆమె నిగ్రహించుకోవటం శక్తికి మించిన పనయ్యేది.

* * *

అది ఒక వర్షపు రాత్రి.

ఆ సాయంత్రం రంగనాయకికి కావాల్సిన సామానులు తెచ్చి ఇచ్చాడు. ఇక ఇంటికి వెళదాం అని అనుకుంటుండగానే వర్షం ప్రారంభమైంది.

రాత్రి తొమ్మిదిగంటలు వర్షం ఏమాత్రం తగ్గుముఖం పట్టలేదు.

"ఎలాగూ పొద్దుపోయింది భోంచేసి వెళ్ళండి" అంది రంగనాయకి.

"వద్దులే రంగనాయకీ—ఇంటికి వెళ్ళాలి"

"వర్షం కూడా ఇపుడే వెలిసేట్లు లేదు. ఈలోపుల భోంచేయండి. అప్పటికల్లా వర్షం తగ్గవచ్చు తరువాత వెళుదురుగాని"

చక్రవర్తి ఆమె అభ్యర్థన తిరస్కరించలేకపోయాడు అప్పటికే దీపక్ భోంచేసి నిద్రకు ప్రక్రమించాడు, "గుడ్‌నైట్ అంకుల్" అంటూ.

ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు రంగనాయకి కొసరికొసరి వడ్డించింది. సరదాగా మాట్లాడుకుంటూ. భోజనం ముగించారిద్దరూ.

ఇంకా వర్షం తగ్గలేదు కొద్దిసేపు ఇద్దరూ కూర్చుని బాతాఖానీ వేశారు.

"బాగా చలిగా వుంది. వేడివేడిగా కొంచెం కాఫీ కలుపుకొస్తానుండండి" అంటూ రంగనాయకి లోనికి వెళ్ళింది.

'నిజంగా చలిగానే వుంది' అనుకుని ఆదో విధంగా ఫీలయ్యాడు చక్రవర్తి.

"కాఫీ"

ఉలిక్కిపడి, కాఫీకొరకు చేయి చాచాడు.

**మొదట చేయి తగిలింది. అలా చేతులు తగలటం మామూలే! కాని వారి అప్పటి పరిస్థితి ఆ వాతావరణం, ఆ చేతుల కలయికకు శరీరాలలో ఏదో మత్తైన మార్పు తెస్తూ పులకింప చేసింది. ఆమె రెప్పలు వాల్చింది.**



మొదట చేయి తగిలింది. అలా చేతులు తగలడం మామూలే కాని వారి అప్పటి పరిస్థితి, ఆ వాతావరణం. ఆ చేతుల కలయికకు శరీరాలలో ఏదో వింతైన మార్పు తెస్తూ పులకింప

ఆమె కళ్ళు పూర్తిగా తెరిచి అతని వైపు చూసి మత్తుగా రెప్పలు వాల్చింది.

కాఫీ అందుకున్నాడు కాని కాఫీ పరిమళం ఆ చలిపై [illegible] వుంది. ఎన్నడూ

లేంది ఆ రోజు ఎందుకో చక్రవర్తి ఆదోలా ఫీలయ్యాడు రంగనాయకి అతనిపక్కనే కూర్చుంది ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసాలు స్పష్టంగా కినబడుతున్నాయి చిరుగాలికి తాటాకులా సన్నగా వణుకు

తూంది మనసు వ్యతిరేకిస్తూంది. శరీరం సమ్మ తిస్తూంది. ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఆలోచించే శక్తి కోల్పోయిన విచిత్ర పరిస్థితి ఆమెది. చక్రవర్తి పరిస్థితీ అలానే వుంది. ఆమె చేయిపై చేయివేశాడు. ఆమె సిగ్గుగా తల వంచుకుంది. ఇద్దరూ లేచి పడక గదిలో ప్రవేశించారు.

చలి పడక గదిని విడిచి పారిపోయింది.

పడకపై సెగలెగసి పెనవేసుకపోయాయి!!

జరుగకూడని పొరపాటు జరిగిపోయింది!!! అని అనుకోలేదు వాళ్ళు!—అలవాటు చేసుకున్నారు.

బ్యాంకునుండి తిన్నగా రంగనాయకి ఇంటికే వచ్చేవాడు చక్రవర్తి. దీపక్ నిద్రపోయేదాకా బాతాఖానీతో కాలక్షేపం, ఆ తిరువాత భోంచేసి పడకగది నాశ్రయించేవాళ్ళు. రంగనాయకి కళ్ళెం వదిలిన రేసుగుర్రంలా విజృంభించింది. బిగిసడలని శరీరపు సెగలను యధేచ్ఛగా చల్లార్చుకుంటుంది. రాత్రికెప్పటికో చక్రవర్తి ఇంటికి పయనం.

* * *

ఆదివారం.

"అమ్మా, ఈరోజు శలవేకదమ్మా! బ్రూస్‌లీ సినిమా 'ఎంటర్ ది డ్రాగాన్' మ్యాటినీ కెళతానమ్మా" దీపక్ ఆశగాచూశాడు రంగనాయకివైపు.

"కుర్రవాడు ఎంతో ఆశతో అడుగుతున్నాడు వెళ్ళనీ రంగనాయకీ! ఇదిగో దీపక్ వెళ్ళి చూసిరా" అంటూ ప్రవేశించాడు అప్పుడే చక్రవర్తి. పది రూపాయల నోటు తీసి దీపక్‌కి ఇచ్చాడు. దీపక్ ఎంతో ఉత్సాహంగా ఆ నోటు అందుకుని బజారుకు పరుగుతీశాడు.

"జాగ్రత్తరా బాబూ! నెమ్మదిగా వెళు" వెనుకనుండి అరిచింది రంగనాయకి.

"ఇవ్వాళ మనకు పగలే లైసెన్సు దొరికిందన్నమాట!" చిలిపిగా నవ్వాడు చక్రవర్తి.

"ఈమధ్య మీకు మరీ వేళాపాళా ఉండటం లేదు. రాత్రిదాకాకూడా ఆగలేరేంటి?"

"అవసరం అయితే ఆగక తప్పదు కాని ఇప్పుడా అవసరంలేదుగా" సిగ్గుగా తలొంచుకుని పడకగదిలోకి దారితీసింది. చక్రవర్తి ఆమెననుసరించాడు.

కొద్దిసేపటికే దీపక్ తిరిగివచ్చాడు. మ్యాటినీ 'హవుస్‌ఫుల్' దీపక్‌కి టిక్కెట్టు దొరకలేదు. పాపం దిగాలుగా తిరిగివచ్చాడు.

నెమ్మదిగా తలుపుతట్టాడు. సమాధానంలేదు. లోపలినుండి బప్పీలహరి డిస్కో ట్యూన్సు పెద్దగా వినిపిస్తున్నాయి. అవంటే దీపక్‌కి ఎంతో ఇష్టం.

అవలివైపువెళ్ళి కిటికీనుండి పిలుద్దామని, పడకగది కిటికీవైపుకువచ్చి, కిటికీ తలుపుల్ని ఒక్కసారిగానెట్టాడు.

ఛీ - ఒక్కసారిగా ఏడుపువచ్చింది. అప్రయత్నంగా కన్నీరు జారింది. మనసు బాధతో నలిగింది, చిన్నారిహృదయం ఆవేదనతో మూలిగింది.

—అమ్మ వంటిమీద బట్టలులేవు. అలాగే అంకుల్ వంటిమీద. ఇద్దరూ పెనవేసుకుని - గిరుక్కున వెనుతిరిగాడు. అకస్మాత్తుగా దీపక్‌ను చూసి ఉలిక్కిపడి బెంగున మంచం పైనుండి కిందికి దూకారు. క్షణాలమీద బట్టలువేసుకుని తలుపుతీశారు.

మూలగా స్తంభానికి ఆనుకుని వెక్కుతున్నాడు దీపక్. తాను చూసిన దృశ్యం, తల్లిని గురించి అసహ్యకరమైన అభిప్రాయం ముద్రించిందా చిన్నారి హృదయంపై.

"సినిమాకు వెళ్ళలేదాబాబూ' ఏమీకానట్టు అనునయంగా అడిగాడు చక్రవర్తి.

పదిరూపాయలనోటు తీసి చక్రవర్తి ముఖంపై విసిరికొట్టి విసురుగా లోపలికెళ్ళాడు. తల్లి ముఖంవైపు కూడా చూడలేదు.

ఇద్దరూ షాక్‌తిన్నారు. రంగనాయకి కొడుకుతో మాట్లాడే ధైర్యం కోల్పోయింది. అదే పరిస్థితిలో వున్న చక్రవర్తి నెమ్మదిగా అక్కడనుండి జారుకున్నాడు.

* * *

"చక్రీ! మనసంగతంతా దీపక్‌కి తెలిసిపోయింది. ఆరోజునుండీ నాతో సరిగామాట్లాడటం లేదు. నేను అన్నంపెడితే వాడు తినడంలేదు. అన్నీ అక్కడ అమర్చిపెడితే వాడే పెట్టుకుని తింటున్నాడు. ఒంటరిగా గదిలో కూర్చుని ఎప్పుడూ ఏదో ఆలోచిస్తుంటాడు. వాడిచూపులు నేను భరించలేకపోతున్నాను. నావైపెంత అసహ్యంగా చూస్తున్నాడంటే, తల్లిగా దాన్ని తట్టుకునే శక్తి నాలోలేదు. అంతకంటే చావే సుఖమనిపిస్తుంది" రంగనాయకి భోరున ఏడ్చింది.

"ఏడవకు. నా పరిస్థితీ అలాగే వుంది. నేను ఎదురుపడితే మరోవైపుకు చూసుకుంటూ వెళుతున్నాడు. నాతో అసలు మాట్లాడటంలేదు. ఏదైనా ఉపాయం ఆలోచించాలి"

"వాడి ఆ పరిస్థితి భరించలేను. నిన్ను వదులుకుని బ్రతుకలేను-ఎలా చక్రీ"

"నేనో నిర్ణయానికి వచ్చాను. ఆ ఉపాయం చెబుతాను. నీవు ధైర్యంగా ఉండాలి. నీవు ఆత్మ



# ఎందుకు?


మీరందరూ అసలు బడికి ఎందుకొస్తున్నారు?" కోపంగా అడిగాడు మాస్టారు.

"మీకు తెలీని ప్రశ్నలకి జవాబులు చెప్పడానికి..." అన్నారు పిల్లలు.

-సి. దామోదర్ (కరీంనగర్)

శయం

—రామ్మోహన్, మధు





## నిరాశ?

విదేశాలు తిరిగొచ్చాడు విజయకుమార్.

"అరేబియా ఎడారుల్లో నా భార్యతో కలిసి విహరించాను. ఆఫ్రికా అడవుల్లో సంచరించాను. ఐస్‌లాండ్‌లో జంటగా తిరిగాం..." చెప్పుకు పోతున్నాడు.

"ఇదంతా ఎందుకు చెబుతున్నట్టు?" విసుగ్గా అడిగాడు వినయ్.

"ఎక్కడైనా నా భార్య తప్పిపోకపోతుందా అనుకున్నా. నాకు నిరాశే ఎదురైంది" అన్నాడు విజయ్.

-సుకీర్తి (నిడుబ్రోలు)

స్థైర్యంతో నాకు అండగా వుంటే, దాన్ని పూర్తిగా అమలుచేసే బాధ్యతనాది"

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది రంగనాయకి.

"ఇలా దగ్గరగా రా" నెమ్మదిగా చెవిలో విడమరచి చెప్పాడు.

అంతే!

"అమ్మో- వద్దు- నేనొప్పుకోను అలా జరగటానికి వీలులేదు" పెద్దగా అరిచింది రంగనాయకి

"అలా అరవకు నేను చెప్పేది జాగ్రత్తగా విను. దీనివలన మనం ఎన్నో కష్టాలనుండి విముక్తులమౌతాం. నీవు ధైర్యంగా నాకు అండగా వుండు, మిగతాదంతా నాపై వదిలెయ్. మనపై ఏమీ రాకుండా అంతా నేను చూసుకుంటాను" ఎంతో సేపు ఓర్పుగా. నేర్పుగా ఆమెకు నచ్చచెప్పాడు ఇంక ఏమీ మాట్లాడలేక తలవంచింది రంగనాయకి

* * *

రాత్రి రెండుగంటలు కావస్తూంది.

డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, కానిస్టేబుల్ ఏసుపాదం నగరంలో ఈమధ్య జరిగే దోపిడీల సందర్భంగా స్పెషల్ పెట్రోలింగ్ డ్యూటీలోవున్నారు కనిపించకుండా చీకటిలో కూర్చుని. అనుమానితులి ఆపి, సెర్చ్ చేసి ప్రశ్నించి అనుమానితుడు కానిపక్షంలో వదిలి పెడుతున్నారు

ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా వుంది.

దూరంగా ఎవరో సైకిల్‌పై వస్తున్నారు.

వెంటనే రాజు హెడ్‌కు సైగ చేశాడు సైకిల్ ఇంకా కొంచెం దగ్గరకు రాగానే సైకిల్ వెనక క్యారేజీకి ఏదో పెద్దగోనెసంచి మూటకట్టివుండటం కనిపించింది. ముగ్గురూ ఒక్కసారిగా బయటకు వచ్చి. సైకిల్‌ను ఆపారు. సైకిల్‌పైన తను అకస్మాత్తుగావచ్చిన పోలీసులను చూసిఉలిక్కిపడ్డాడు

"ఎవరు నువ్వు?" ప్రశ్నించాడు రాజు.

"నా పేరు చక్రవర్తి. నేను బ్యాంకులో ఉద్యోగిని" సన్నగా వణుకుతున్నాడు అతని ముఖంలో ప్రస్ఫుటిస్తున్న భయాందోళనలు రాజు గమనించకపోలేదు.

"ఇంత రాత్రివేళ మీరు ఎక్కడ నుండి వస్తున్నారు"

"సెకండ్‌షో సినిమాకెళ్ళి నెమ్మదిగా వస్తున్నానుసార్"

"మీ టికెట్‌బిట్ చూపించండి"

కొంచెం కంగారుపడ్డా, తమాయించుకుని "లేదు పారవేశాను"

"ఆమూటలో ఏముంది?"

"అదీ... అదీ..." నసిగాడు చక్రవర్తి

"సార్. ఆ మూట నుండి ఏవిటో చుక్కలు పడుతున్నాయిసార్" అన్నాడు ఏసుపాదం టార్చి వేసి చూపిస్తూ.

అంతే! సైకిల్ వదిలి పెట్టి వణకటం మొదలు పెట్టాడు చక్రవర్తి

'దబ్' మని పడింది మూట.

"సుబ్రమణ్యం ఆ మూట విప్పు ఏముందో- ఏసుపాదం నువు ఇతన్ని పట్టుకో" మూటవిప్పిన సుబ్రమణ్యం కెవ్వున కేక వేసి చెంగున పక్కకు గెంతాడు

రాజు క్షణం అచేతనంగా ఉండిపోయాడు

మాంసం ముక్కలు. పిల్లవాడిని చంపి, ముక్కముక్కలు నరికి కట్టిన మూట అది. భయంకరంగా. నరకబడిన ప్రతి అంగం చిత్రవిచిత్రాకృతిలో భీతిని గొల్పుతోంది.

"ఎవరిదది? ఎందుకు చేశావ్?" రాజు కంఠంలో కిరుకుదనం చోటుచేసుకుంది

"చెప్తాను. అంతా చెబుతాను. ఇక ఏమీ దాచలేను, మేంచేసిన ఈ ఘోరం అంతా చెబుతాను సార్. అది దీపక్ శవం..." పెద్దగా ఏడుస్తూ చెబుతున్నాడు.

* * *

చక్రవర్తికీ, రంగనాయకికీ యావజ్జీవకారాగార శిక్ష విధించబడింది. తీర్పుచెబుతూ న్యాయమూర్తి "ఇలాటి రాక్షస ప్రవృత్తిగల స్త్రీలుండటం తమ కామానికి కన్నబిడ్డను సహితం బలిచేయటానికి వెనుతీయని ఇలాటి మాతృమూర్తులుండటం నిజంగా మన దురదృష్టం" అని అన్నారు.

నిజమే! ఈ మాతృమూర్తి నిజంగా రాక్షసే!

(ఈమధ్య నగరంలో జరిగిన ఒక కేసు ఆధారంగా)

ధాం —రామ్మోహన్, మధు

